# వాస్తవాలు

రాసే ప్రతి అక్షరం వాస్తవం

Vastavalu TV News

సంపుటి : 1
సంచిక : 1

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : అజయ్‌కుమార్

ఆదివారం 19.10.2025

పేజీలు : 3


# బంద్ అయిన తెలంగాణ



- డిపోల్లోనే బస్సులు
- ఎక్కడికక్కడ నిరసనలు

**వాస్తవాలు, అక్టోబర్ 18, హైదరాబాద్:** తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు చేపట్టిన బంద్ విజయవంతంఅయింది కాంగ్రెస్ సహా న్ని పార్టీల మద్దతుతో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. విద్యా సంస్థలు మూతపడ్డాయి. ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అయితే ప్రజలు ప్రైవేట్ వాహనాల్లో అధిక ఛార్జీలతో ప్రయాణిస్తూ ఇబ్బందులు పడ్డారు .తెలంగాణలో బీసీ సంఘాల బంద్ కొనసాగుతోంది. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపుకు కాంగ్రెస్ సహా అన్ని పార్టీల మద్దతు తెలిపాయి. దీంతో బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. బస్ డిపోల ముందు బీసీ సంఘాలు, వివిధ పార్టీల నాయకులు నిరసకు దిగారు. ఇప్పటికే విద్యాసంస్థలకు యాజమాన్యాలు సెలవు ప్రకటించాయి. బంద్‌కు వ్యాపార, వాణిజ్య సంస్థలు కూడా మద్దతు తెలిపాయి. అయితే అత్యవసర సర్వీసులకు మాత్రం బంద్ నుంచి మినహాయింపు ఇచ్చారు. బంద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలని పోలీసులు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దని.. అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మెల్యేలు సైతం పలుచోట్లు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఎదుటమాజీ మంత్రి జోగు రామన్న బైఠాయించారు. ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. నిర్మల్ జిల్లా భైంసా డిపో ముందు బీసీ నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు నిరసన తెలిపారు. అటు ఖమ్మంలోనూ బంద్ జరిగింది. మరోవైపు ఎక్కడికక్కడ బస్సులు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పండగ సమయం కావడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ వాహనదారులు అధిక ఛార్జీలు వసూల్ చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత బీసీ బంద్ నేపథ్యంలో దిల్?సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. బీసీ సంఘాల ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఇక్కడ ఆర్టీసీ బస్? డిపోల ఎదుట రోడ్లపై బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీలు, కుల సంఘాల నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున బంద్‌లో పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటూ మగతా2లో

# పేట్రేగిపోతున్న మట్టి మాఫియా




- అండగా మండలాధికారులు
- గుట్టలను తవ్వి వెంచర్లకు తరలింపు

**వాస్తవాలు, అక్టోబర్ 18,నాగర్ కర్నూల్:** నాగర్ కర్నూల్ జిల్లాలోని పెద్దకొత్తపల్లి మండల పరిసరాల్లోని గుట్టలు, ప్రభుత్వ భూములను, రైతులకు చెందిన గైరాన్ భూములను అధికార పార్టీ ముఖ్య నేతలు అడ్డగోలుగా తవ్వుకొని అమాంతం మింగేస్తున్నారు. భారీ వృక్షాలు గట్లతో కూడిన గుట్టను తవ్వి పర్యావరణానికి తీరని హాని కలిగిస్తున్నారు. తమ రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ప్రకృతి సంపదను దోచుకొని సొమ్ము చేసుకుంటున్నారని స్థానిక రైతులనుండి ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. వీటిపై తరచూ ఫిర్యాదులు అందుతున్నా సంబంధిత రెవిన్యూ, పోలీస్ మండల స్థాయి అధికారులు వారిని పట్టించుకోవడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. గత నెల 8న గుట్టలను మింగుతున్న ఘనులు అనే శీర్షికన విజయక్రాంతిలో ప్రచురితమైన వార్త కథనంపై ఉన్నతాధికారులకు సైతం తప్పుడు నివేదికలు పంపినట్లు తెలిసింది. దీంతో అధికార పార్టీకి చెందిన బడా లీడర్లు మరింత రెచ్చిపోయి అడ్డగోలుగా మట్టి దందాకు తెరలేపారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫలితంగా జాతీయ పక్షులు నెమళ్ళు, జీవరాసులు రైతుల పంట పొలాలు, గ్రామాలు, రోడ్లపైకి వస్తున్నాయని సామాన్యులు వాపోతున్నారు. భారీ గుట్టలను సైతం రాత్రి పగలు తేడా లేకుండా భారీ మగతా2లో

# 42శాతం రిజర్వేషన్‌పై పోరాటం ఆగదు



- బీసీ జేఏసీ బంద్‌లో ఎమ్మెల్యే వంశీకృష్ణ

**వాస్తవాలు, అక్టోబర్ 18,అచ్చంపేట:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే వరకు పోరాటం ఆగదని మగతా3లో

# బీసీలను మోసం చేస్తున్న జాతీయ పార్టీలు

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**వాస్తవాలు, అక్టోబర్ 18,మహబూబ్ నగర్:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నేడు బీసీ జేఏసీ తలపెట్టిన మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా శాంతియుతంగా కొనసాగుతున్నది. మహబూబ్ నగర్ ఆర్టీసీ రీజినల్ కార్యాలయ పరిధిలోని వివిధ డిపోలకు చెందిన 800 ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ఉదయం 6 గంటలకే మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తోపాటు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు అంతా డిపోల ముందు బైఠాయించారు. ఆర్టీసీ బస్సులు బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో బస్సులు ఎక్కడికక్కడ డిపోలకే పరిమితమయ్యాయి. బస్సులన్నీ లేకపోవడంతో రోడ్లన్ని నిర్మానుష్యంగా మారాయి. బంద్ లో భాగంగా ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని డిపోల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ను ఏర్పాటు



చేశారు. బంద్‌లో భాగంగా ప్రయివేట్ స్కూల్స్ అన్నింటికీ ముందుగానే సెలువులు ప్రకటించి బంద్‌లో పాల్గొంటున్నాయి. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు బీఆర్ఎస్ నేతలతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌండ్ బైఠాయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ సవరణతోనే బీసీలకు రిజర్వేషన్లు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. 240 మంది ఎంపీలు ఉన్న కాంగ్రెస్ కూటమి పార్లమెంటులో ఎప్పుడూ మాట్లాడలేదని, కొట్లాడ లేదన్నారు. చట్టం లేదు కాబట్టే కోర్టుల్లో వ్యతిరేక తీర్పులు వచ్చాయని చెప్పారు. అనేక రాష్ట్రాల జీవోలు మగతా2లో

# బంద్ అయిన తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)
నినాదాలు చేశారు. పలు ప్రైవేటు బస్సులను అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు వారిని వారించేందుకు ప్రయత్నించారు. పోలీసులు, బీసీ సంఘాల నేతలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

# బీసీలను మోసం చేస్తున్న జాతీయ పార్టీలు

(మొదటి పేజీ తరువాయి)
ఇప్పటికే కొట్టేశారన్నారు. తాము కూడా గతంలో జీవో ఇస్తే కొట్టేశారని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కోర్టులో పిటిషన్ వేసింది ప్రభుత్వంలోని వారేనని ఆరోపించారు. న్యాయస్థానాలు చట్టానికి లోబడి ఉంటాయని, అందుకే చట్ట సవరణ చేయాలని తాము మొదటి నుంచి డిమాండ్ చేస్తున్నామని వెల్లడించారు. మోసం చేసినవారిని వదిలేదని స్పష్టం చేశారు.రెండు జాతీయ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నా యన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు బీసీ ధర్నాలో పాల్గొని డ్రామా చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఢిల్లీలో ధర్నా పేరుతో రాష్ట్రపతి, ప్రధాని మోదీని కలువలేదని మండిపడ్డారు. కోర్టులో నిలబడదని తెలిసి జీవో ఇచ్చి బీసీలను మోసం చేశారన్నారు. కాంగ్రెస్, బీజేపీలు పార్లమెంటులో కొట్లాడలేదని విమర్శిం చారు. బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. బీసీలకు పదవులు ఇచ్చింది బీఆర్ఎస్ మాత్రమేనని చెప్పారు.

# బిజెపి విధానాలకు వ్యతిరేకంగా బీసీ బంద్ కార్యక్రమం



**వాస్తవాలు, అక్టోబర్ 18: ఆత్మకూరు**
స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బిసి రిజర్వేషన్ల సాధనకై బీసీ ఐకాస ఇచ్చిన బంద్ లో భాగంగా గాంధీచౌక్ నందు ధర్నా కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం, కృషి చేస్తూ, బలహీన వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా, ఉద్యోగాలపరంగా ఎదగాలని ఉద్దేశంతో, స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ ఉంటేలిఅభివృద్ధి పరంగా ముందడుగు పడుతుందని, చిత్తశుద్ధితో పనిచేస్తుంటే, సమైక్య స్ఫూర్తికి విరుద్ధంగా, కేంద్ర ప్రభుత్వం, ఈ యొక్క బిల్లును అడ్డుకుంటూ అడుగడుగునా రాష్ట్ర ప్రభుత్వాన్ని, బలహీన వర్గాలను, అణచివేసే ధోరణితో, వ్యవహరించడానికి వ్యతిరేకిస్తూ ఆత్మకూరు పట్టణం నందు పెద్ద ఎత్తున, బలహీన వర్గాల కోసం పోరాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఎం, సిపిఐ, వివిధ కుల లిసంఘాలు, బిసి సంఘ నాయకులు పాల్గొనడం జరిగింది .

# అఖిలపక్షం ఆధ్వర్యంలో బీసీ బందు

**వాస్తవాలు, అక్టోబర్18,నాగర్ కర్నూల్ :**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బీసీకు 42% రిజర్వేషన్ కల్పించాలని బిసి సంఘాల బంధు పిలుపుకు సంపూర్ణ మద్దతు పలికిన మాల మహానాడు



మాల మహానాడు నాయకులు చింతసత్తి గాజుల భాస్కర్ సామా మహేష్ సంకి కుర్మయ్య కర్నే రాజేంద్రప్రసాద్ అఖిలపక్ష పార్టీలు కుల సంఘాలు %దీూా, జూ×%,సిపిఎం, %దీ=ూ%, బీజేపీ, మాల మహానాడు ఎమ్మార్పీఎస్ ఎస్టీ సంగం అన్ని పార్టీలు అన్ని కుల సంఘాల వివిధ సంఘాలు మద్దతు తెలిపాయి

# పేట్రేగిపోతున్న మట్టి మాఫియా

(మొదటి పేజీ తరువాయి)
హిటాచీలు, జెసిబిల సాయంతో తవ్వి టిప్పర్లు, సమీప రైతుల పంట పొలాల మీదుగా తరలిస్తూ పంటలను కూడా నష్ట పరుస్తున్నారని వాపోతున్నారు. పెద్దకొత్తపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 460 లో బండి కాశన్న, బండి ఎల్లమ్మ రైతులకు చెందిన సుమారు మూడు ఎకరాల పంట పొలంలో బారీగా గోతులు తీసి ఎర్రమట్టిని తరలించినట్లు రైతులు వాపోయారు. సాగుకు పనికి రాకుండా అడ్డగోలుగా తవ్వినట్లు అధికారులకు విన్నవించినా పట్టించు కోలేదని వాపోయారు. గత రెండు నెలలగా ఈ తంతు నడుస్తున్నప్పటికీ రెవెన్యూ, మైనింగ్ అటవీ శాఖలతోపాటు పోలీసు అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో సామాన్య రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
అధికార బలం పరపతి ఉపయోగించి అధికార పార్టీలోని మంత్రి జూపల్లి అనుచరులే ఈ వ్యవహారం నడిపిస్తున్నట్లు ఆయా పంట పొలాల రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు ఓట్లు వేస్తే గెలిచిన సింగిల్ విండో డైరెక్టర్లే రైతుల పంట పొలాలను ధ్వంసం చేస్తూ అడ్డగోలుగా ఎర్రమట్టిని తవ్వుకుంటున్నా ఎవరూ స్పందించకపోవడంతో రైతులు ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు తాసిల్దార్ శ్రీనివాసులను వివరణ కోరగా ఫోన్ లైన్ లో అందుబాటులోకి రాలేదు.

# చలాన్లకు బంద్ ఎఫెక్ట్..

## ● బ్యాంకుల బంద్

**వాస్తవాలు, అక్టోబర్18,మహబూబ్ నగర్ :**
మద్యం షాపులను దక్కించుకునేందుకు టెండర్లు దాఖలు చేసేందుకు శనివారం చివరి తేదీని ఇప్పటికే ప్రకటించిన విషయం విధితమే. బ్యాంకులలో చాలానా కట్టి సంబంధిత డిడిని టెండర్ లో వేయవలసి ఉంటుంది. శనివారం బిసి రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ పార్టీల తో పాటు బీసీ కామ ప్రజాసంఘాల నేతలు మద్దతు ప్రకటించారు. బ్యాంకులను సైతం కొన్ని ప్రాంతాల్లో నిరసన కారులు మూసి వేయించడంతో టెండర్లు దాఖలు చేసే



వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరిన్ని రోజులు గడువు పెంచుతారా ఇదే చివరి తేదీ అంటూ గందరగోళ పరిస్థి తులు నెలకొన్నాయి. ఎక్కడ బ్యాంకులో తెరిచారు అని ఆరా తీస్తూ చలనాలను లు చెల్లించేందుకు ఆసక్తి కనబరచుతుంఢ్రు.

# నాగర్ కర్నూల్ లో ప్రశాంతంగా ముగిసిన బీసీ బంద్

**వాస్తవాలు, అక్టోబర్ 18నాగర్ కర్నూలు:**
నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల కేంద్రంలో వివిధ రాజకీయ కుల సంఘాల ఆధ్వర్యంలో మండల కూడలి నెహ్రూ చౌరస్తాలో 42% శాతం రిజర్వేషన్ సాధనకై పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు మండల కేంద్రంలో ఉన్నటువంటి వ్యాపార వాణిజ్య హోటల్స్ కిరాణా షాపులు స్కూల్స్ కాలేజీలు బీసీ బందుకు ప్రశాంతంగా సహకరించారు అదేవిధంగా తెలంగాణ స్థానిక ఎలక్షన్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ తెలకపల్లి మండల కేంద్రం నందు బీసీ నాయకులు రాజకీయ పార్టీ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు అందరూ కలిసి బీసీ బందు నిర్వహించడం జరిగిందని ఈ



కార్యక్రమంలో బీసీ జేఏసీ మాట్లాడుతూ తెలంగాణకు బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎలక్షన్లు పెట్టాలని వారు కోరారు సమాజంలో అన్ని వర్గాల వారు ఉన్నప్పటికీ అన్యాయం జరగడం దురదృష్టకరమని వారు తెలిపారు తెలంగాణ నుండి బీసీల ఉద్యమం మొదలైందని రాబోయే రోజుల్లో బీసీల రిజర్వేషన్లకు అడుగులు వేయాలని మీ అందరి సహకారం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ సంఘాల నాయకులు రాజకీయ పార్టీ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణా..

## ● నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

**వాస్తవాలు, అక్టోబర్ 18,మాగనూరు :**
నారాయణపేట జిల్లా మాగనూరుమండలంలో అక్రమంగా ఇసుక రవాణా జోరందుకుంది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుంది. మండల కేంద్రంతో పాటు వర్కూరు, నేరడగం, అడవి సత్యారం, పెగడబండ, మంది పల్లి, గజరం దొడ్డి గ్రామ శివారులో ఉన్న పెద్ద వాగు నుంచి ఇసుక కాంట్రాక్టర్లు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అడ్డగోలుగా ఇసుక దోచుకుంటున్నారు.రాత్రి అడిగే వారు లేకపోవడంతో వందల ట్రాక్టర్లు వాగులో దించి ఇష్టానుసారంగా ఇసుక తరలించి రూ.4 వేల నుంచి రూ. 5 వేల ఒక ట్రాక్టర్ చొప్పున ఇసుక అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నట్లు గ్రామస్థులు ఆరోపించారు. శనివారం ఉదయం నేరడగం పరివాహక ప్రాంతమైన పెద్ద వాగు నుంచి ఉదయం 6 గంటల నుండి ఏడు ట్రాక్టర్లతో మక్తల్ మండల కేంద్రంలో సీసీ రోడ్ల నిర్వహణ కోసం ఇసుక అక్రమంగా తరలిస్తుండగా జిల్లా ఎస్పీకి కొందరు ఫిర్యాదు చేశారు.ఎస్పీ ఆదేశాల మేరకు రెండు ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్లను రెండు ఖాళీ ట్రాక్టర్లను మాగనూరు పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ఎస్సై అశోక్ బాబు మాట్లాడుతూ నేడుగం గ్రామానికి చెందిన కురువ లక్ష్మప్ప , ఆకుల కథల్ సాబ్, ఎర్ర బుజ్జప్ప, సురేష్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ ఇసుకు రవాణాకు పాల్పడితే ఇసుక ట్రాక్టర్లు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ సురేష్ కుమార్ హెచ్చరించారు.

# బీసీ రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలి



**● ఆత్మకూరులో బీసీ బంద్ విజయవంతం**

**వాస్తవాలు, అక్టోబర్ 18 :ఆత్మకూరు**
బీసీ రిజర్వేషన్లను తక్షణమే అమల్లోకి తేవాలని బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్రవ్యాప్తం బందు వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో సంపూర్ణంగా జరిగింది వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంధు నిర్వహించి బీసీల ఉద్యమానికి మద్దతు తెలిపారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ బి.ఆర్.ఎస్ సిపిఐ సిపిఎం అఖిలపక్షాలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి దుకాణాలు బంద్ చేయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు తమ జెండాలు పట్టుకుని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించకపోతే భవిష్యత్తులో ప్రజల మద్దతుతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా ప్రతిపాదికన రిజర్వేషన్లను ప్రకటించాలని వారు అన్నారు. భారత రాజ్యాంగం ప్రతి వర్గానికి సమాన హక్కులు ఇవ్వాలని స్పష్టంగా పేర్కొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు బీసీ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో బీసీ బంద్ విజయవంతం



**వాస్తవాలు, అక్టోబర్ 18 :ఆత్మకూరు**
బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గ మరియు మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల అనుసారం ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో 42 శాతం బీసీ బిల్లుకు అమలు చేయాలని మద్దతుగా తెలంగాణ బందులో భాగంగా బి ఆర్ ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ స్వచ్ఛందంగా బంద్ నిర్వహించడం జరిగింది .....ఇట్టి కార్యక్రమంలో %దీ=ా% పార్టీ మండల మరియు మున్సిపల్ కేంద్రంలోని నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..లి అనంతరం నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లు నామా అనంతరం నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు చేసే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉన్నదనిలు చేసే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉన్నదని ఇరు పార్టీలు కలిసి ప్రజలను మోసం చేసే దిశగా ప్రయత్నిస్తున్నారని కచ్చితంగా 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్రానికి మరియు కేంద్రానికి తమ యొక్క విన్నపాన్ని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ శ్రేణులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# గద్వాలలో బంద్ ప్రశాంతం



**వాస్తవాలు, అక్టోబర్ 18,గద్వాల :**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ శనివారం తెలంగాణ బంద్‌తలపెట్టింది. ఈ బంద్‌కు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలతోపాటు పలు ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయి. ఈ నేపథ్యంలో జేఏసీ పిలుపుమేరకు గద్వాల జిల్లాలో అన్ని రాజకీయపార్టీలు బంద్ కు సహకరించాలని కోరుతూ శుక్రవారం రోజు ర్యాలీ నిర్వహించాయి. ఇందులో భాగంగా శనివారం ఉదయం గద్వాల ఆర్టీసి డిపో ముందు బీసీ జేఏసీ ఆందోళన చేపట్టింది. బీసీ బంద్ నేపథ్యంలో పోలీసులు బారీ బందోబస్తు చేపట్టారు. బంద్ నేపథ్యంలో డిఫోలకే బస్సులు పరిమితం కావడంతో రావణ స్తంబించిపోయింది.

# బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో బీసీ బంద్ విజయ వంతం

**● మాజీ ఎంపీపి శ్రీనివాస్ గౌడ్**

**వాస్తవాలు, అక్టోబర్ 18: బిజినేపల్లి**
బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ పొలిటికల్ జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు మాజీ ఎంపీపి శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో %ఎష% బంద్ భాగంలో విద్యాసంస్థలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, %ఋవీ% ఉన్నత పాఠశాల మరియు అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల లో %ఎష% బంద్ పూర్తి మద్దతును వివరించి విద్యార్థులను పంపించడం జరిగింది, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూతపడి పూర్తి సహకారం అందించడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో కొనసాగించినరూ కార్యక్రమంలో అన్ని పార్టీ నేతలు పాల్గొన్నారు %ఎతీం% నాయకులు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్. పార్టీ నాయకులు బాలరాజు, జగదీష్ , బాలస్వామి, ఖదీర్, రవీందర్ రెడ్డి, గోవిందు శ్రీను, మరియు బీజేపీ నాయకులు ఆనంద్ సింగ్, జయ ప్రకాష్, సొప్పరి శేఖర్,%ు% వెంకటేష్ వివిధ రకాల పార్టీ నేతలు పాల్గొని బీసీ బంద్ ను విజయవంతం చేసినారు



# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**వాస్తవాలు, అక్టోబర్ 18,తిమ్మాజిపేట :**
మండలంలోని గుమ్మకొండ తండాకు చెందిన శంకర్ నాయక్ రోడ్డు ప్రమాదంలో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మన్య నాయక్ తండా గ్రామపంచాయతీ చౌట చెరువు తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రాము నాయక్ సతీమణి మెగావత్ మంజుల మృతి చెందిన సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంతక్రియలకు కుటుంబ సభ్యులకు 5 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆమె వెంట తండా వాసులు పలువురు ఉన్నారు.



# 42శాతం రిజర్వేషన్‌పై పోరాటం ఆగదు

(మొదటి పేజీ తరువాయి)
అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం అచ్చంపేటలో బంద్ ప్రశాంతంగా జరిగింది. అంబేద్కర్ చౌరస్తాలో చేసిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడారు.. బీసీ సంఘాలు, అఖిలపక్ష పార్టీలు పిలుపుమేరకు అచ్చంపేట పట్టణంలో నియోజకవర్గంలో బంద్ విజయవంతమైందన్నారు.ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు జరగాలని ధర్నా నిర్వహించడం జరిగిందని, ఈ యొక్క ధర్నాలో వంద మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరగాలని అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి, అమలు కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపారని, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపు లేదని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం చాలా బాధగా ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆపదని ఆయన అన్నారు. అఖిలపక్ష బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపడం అభినందనీయమని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బంద్ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, టిఆర్ఎస్, బిజెపి, అన్ని కుల సంఘాలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నాయి.